క్లుప్తంగా

పేదలకు మెరుగైన వైద్యం

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం పోలుకొండ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్యశిబిరం శుక్రవారం నిర్వహించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస జగన్‌మోహన్‌రెడ్డి ఈ విధానాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మేరీ జాషువా, డాక్టర్ సాయి కిరణ్, డాక్టర్ కృష్ణగిరీష్, డాక్టర్ కె.గంగరాజు, గ్రామ సెక్రటరీ రవికుమార్ పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం

కైకలూరు: రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తోందని ఎంపీపీ అడవి కృష్ణ తెలిపారు. స్థానిక సంత మార్కెట్ నుంచి శ్యామలాంబ దేవస్థానం వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం పరిశీలించిన ఆయన మాట్లాడారు. పంచాయతీ నిధులు రూ.15 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే డీఎన్నార్ ఇటీవల రోడ్డును పరిశీలించి పనులు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారన్నారు. వార్డు సభ్యుడు తోట మహేష్, గ్రామ ప్రముఖులు కె.రమణ, నారాయణ పాల్గొన్నారు.

ఎంపీడీఓకు అదనపు బాధ్యతలు

గుడ్లవల్లేరు: నందివాడ ఎంపీడీఓ వి.ఎస్.నాగేశ్వరరావు శుక్రవారం గుడ్లవల్లేరు ఎంపీడీఓగా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల ప్రమాదానికి గురైన గుడ్లవల్లేరు ఎంపీడీఓ డి.శ్రీనివాస్ చికిత్స నిమిత్తం సెలవుపై వెళ్లడంతో ఈ బాధ్యతలను తాను స్వీకరించినట్లు నూతన ఎంపీడీఓ పేర్కొన్నారు. విధుల్లో చేరిన నాగేశ్వరరావును జిల్లా శిక్షణ మేనేజర్ అబ్బదాసరి ధర్మరాజు, సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు.

వీకేఆర్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

గుడివాడ టౌన్: క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని వీకేఆర్, వీఎస్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య అన్నారు. కళాశాల ప్రాంగణంలో రెండు రోజులు జరిగే వీకేఆర్ స్పోర్ట్స్‌మీట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇంజినీరింగ్, ఎంబీఏ, డిప్లొమా కళాశాలల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొంటారన్నారు. విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్స్, త్రోబాల్, షార్ట్‌పుట్, క్రికెట్, టెన్నికాయిట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బాడీ బిల్డింగ్ 70 కిలోల విభాగంలో ఉమ్మడి కృష్ణాజిల్లా తరపున బంగారు పతకం సాధించిన దిలీప్‌కుమార్‌ను రూ.10 వేలు బహుమతితో సత్కరించారు. కళాశాల డైరెక్టర్ బి.కల్యాణ్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్లో సీజనల్ హాస్టల్ ప్రారంభం

పమిడిముక్కల: మండలంలోని తాడంకి జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీజనల్ హాస్టల్ ప్రారంభించినట్లు హెచ్‌ఎం ప్రసాద్ తెలిపారు. ఆరు నుంచి ఎనిమిదవ తరగతి వరకు విద్యార్థులకు ఈ సీజనల్ హాస్టల్‌లో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. హాస్టల్లో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించడంతో పాటు, రెండు పూటలా ఆహారాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున విద్యార్థులకు స్టడీ అవర్స్, సిబ్బందిని కూడా నియమిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం సమగ్ర శిక్ష ఎడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కే రాములు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ప్రతినిధి రమేష్, అభివృద్ధి కమిటీ సభ్యులు యేనుగ మస్తాన్‌రావు, పీసీ కమిటీ చైర్మన్ కంభపు రాంబాబు పాల్గొన్నారు.

హైస్కూల్‌కు రూ.10 వేల డిపాజిట్

వెంట్రప్రగడ(పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ హైస్కూల్ విద్యార్థులకు గుడివాడకు చెందిన నందమూరి సుబ్బారావు రూ.10 వేలు స్టేట్‌బ్యాంక్ డిపాజిట్ పత్రాలను హెచ్‌ఎం కె.హరికిషోర్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ దాత నందమూరి సుబ్బారావు డిపాజిట్ చేసిన నగదుపై వచ్చిన వడ్డీని తెలుగు సబ్జెక్ట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

కైకలూరు: ఏసుక్రీస్తు లోతైన సత్య సువార్త సభలు స్థానిక ఎంపీపీ యూపీ స్కూల్‌లో రెండు రోజులు నిర్వహించారు. ఎస్‌హెచ్‌ఆర్‌ఎసీసీ ఆధ్వర్యాన నీతి సూర్యుడు చర్చి నిర్వహణలో వీటిని చేపట్టారు. ముఖ్యఅతిథిగా ఏపీ ఎస్‌హెచ్‌ఆర్‌ఎసీసీ చైర్మన్ ఆర్.జాన్ రాజా హాజరై దైవ సందేశాన్ని, మానవ హక్కులను వివరించారు.

మద్యం అక్రమ విక్రయాలపై దాడి

పమిడిముక్కల: కృష్ణాపురం గ్రామంలో మద్యం బాటిళ్లను అక్రమ తరలిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి రూ.2,250 విలువైన 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పమిడిముక్కల: మండలంలోని అన్ని గ్రామాలకు శనివారం ఉదయం ఆరు నుంచి తొమ్మిది గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు వలంటీర్లకు వందనం

పమిడిముక్కల: వీరంకిలాకు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షేక్ మహబూబ్ సుభానీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలి

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ఫత్తేలంకలో సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: రాబోవు సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలన్నారు. మండలంలోని ఫత్తేలంక, అమీనపురం గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వలంటీర్లు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బ్రోచర్లు అందజేశారు. గ్రామాల్లో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫత్తేలంకలో జగనన్న కాలనీలో రోడ్లు వేయాలని, పంచాయతీ కార్యాలయం, అంగనవాడీ కేంద్రం, షాదీఖానా నిర్మించాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల, మత, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తాను పాలన సాగిస్తున్నానని తెలిపారు. కృష్ణాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బండ్రపల్లి జాకబ్ ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, సర్పంచ్ హిదయతుల్లా, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, నాయకులు సలీమ్, రఫీ, షేక్ లాల్ అహ్మద్, కోటంరాజు, రంగరాజు, రాము, శంకరరావు, సత్యనారాయణ రాజు, పరసా శ్రీను, కె.రాణి తదితరులు పాల్గొన్నారు.

జన ఔషధీ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే డీఎన్నార్



జన ఔషధీ కేంద్ర దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: ప్రజలు ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధీ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కృష్ణాజిల్లా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో తాలూకా సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ జన ఔషధీ కేంద్రాన్ని ఎమ్మెల్యే డీఎన్నార్ శుక్రవారం ప్రారంభించారు. ప్రజలకు తక్కువ ధరలకు మందులను అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు బోడిచర్ల స్వాతి, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హమీద్, సొసైటీ సెక్రటరీ జీవీవీ రామారావు, సిబ్బంది పేర్ని రాంబాబు, నాయకులు నిమ్మల సాయి, ఉండ్రమట్ల ఏసుకుమార్, తోట మాధవ్, బందా నారాయణ, పంజా నాగు పాల్గొన్నారు.

26న బహిరంగ వేలం

కలిదిండి: పాతాళ భోగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని మార్చి 6 నుంచి 10వ తేదీ వరకు వాహనాల పార్కింగ్, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే నిమిత్తం లైసెన్స్‌కు ఈనెల 26వ తేదీన ఆలయంలో ఉదయం 11 గంటలకు టెండర్, బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ అడవి వెంకట గంగాధర్ శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వాహన పార్కింగ్ లైసెన్స్‌కు రూ.10,000, కొబ్బరి చిప్పల లైసెన్సుకు రూ.5,000 ధరావత్తును పాట అయిన వెంటనే పాడిన మొత్తం చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు ఆలయ ఈఓను 98666 31608లో సంప్రదించాలని కోరారు.

నేడు ప్రజా ఆశీర్వాద యాత్రలు

మండవల్లి: మండలంలోని చావలిపాడులో శనివారం సాయంత్రం 3 గంటలకు, లోకుమూడిలో సాయంత్రం 5 గంటలకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొంటారని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్(రాము) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత చావలిపాడు, లోకుమూడి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రారంభిస్తారని ఎంపీపీ పేర్కొన్నారు.

అందరికీ మంచి చేశాం.. ఆదరించండి

ఎమ్మెల్యే డీఎన్నార్



దొడ్డిపట్లలో ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని, రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కోరారు. ప్రజా ఆశీర్వాద యాత్ర పేరిట నియోజకవర్గంలో చేపట్టిన ఎన్నికల ప్రచార యాత్ర ఐదో రోజు కైకలూరు మండలం దొడ్డిపట్ల, రామవరం గ్రామాల్లో శుక్రవారం జరిగింది. వందలాదిగా కార్యకర్తలు బైక్ ర్యాలీ చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ గ్రామానికి చేసిన సేవలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నడూ జరగని అభివృద్ధి నేడు జరిగిందన్నారు. రెండు పంటలకు శివారు గ్రామాలకు సైతం తాగునీటిని అందించిన ఘనత వైఎస్సార్ సీపీకి దక్కుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఏలూరు ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దొడ్డిపట్లలో ఇటీవల రూ.25 లక్షలకు పెంచిన ఆరోగ్యశ్రీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఎంపీపీ అడవి కృష్ణ, కైకలూరు ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీరరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి బొడ్డు నోబుల్, పార్టీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, సర్పంచులు చెరుకువాడ బలరామరాజు, గిరికిముక్కు మరియమ్మ, ఎంపీటీసీ కరణం వెంకట లక్ష్మీదుర్గ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

దొడ్డిపట్లలో రూ.69.60 లక్షల నిధులతో మైక్రో వాటర్ ఫిల్టర్, సీసీ రోడ్డు, డ్రెయిన్లను ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి మైక్రో వాటర్ ఫిల్టర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలోనూ సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

దిశయాప్‌పై అవగాహన

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం నందివాడ గ్రామంలో మహిళలకు దిశయాప్ యొక్క ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించాలి, ఏవిధంగా రక్షణ కల్పిస్తుంది అనే అంశాలపై పోలీసులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కూడళ్లలో మహిళలను సమీకరించి వారికి దిశయాప్ ప్రయోజనాలను తెలియజేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.చంటిబాబు తెలిపారు. మహిళా హోంగార్డులు ఇంటింటికీ తిరిగి ఈ ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రీ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

ముదినేపల్లి రూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ప్రీ పబ్లిక్ పరీక్షలు, 3 నుంచి 9వ తరగతి వరకు ఎఫ్‌ఏ-4 పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పదో తరగతి పరీక్షలు వచ్చే నెల ఒకటో తేదీ వరకు జరగనున్నాయి. వడాలి జెడ్పీ హైస్కూల్లో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ వి.ప్రభుదాసు, సీనియర్ ఉపాధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. ప్రశ్నపత్రాలను పరీక్షకు ముందు వాట్సాప్ ద్వారా సమాచారం అందుతుండగా, వీటిని విద్యార్థులకు తెలియజేసి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ కె.నరేష్‌కుమార్ తెలిపారు.

మండవల్లి పీహెచ్‌సీలో 24 గంటలూ వైద్యం

మండవల్లి: మండవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో 24 గంటలూ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని సర్పంచ్ మెండా ఝాన్సీ, వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఆదేశాల మేరకు 24 గంటలూ ఆస్పత్రిలో వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో పగలు మాత్రమే ఆస్పత్రిలో సేవలు అందించేవారు. ప్రస్తుతం పగలు, రాత్రి కూడా వైద్యసేవలు అందజేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వలంటీర్లే సంక్షేమ వారధులు

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



సేవా వజ్రాలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

మొవ్వ: వలంటీర్లే సంక్షేమ వారధులని, సచివాలయ, వలంటీర్ వ్యవస్థ లేకపోతే ప్రజలకు ఇంత మంచి పాలన అందించగలిగే వాళ్లంకాదని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని శుక్రవారం మొవ్వ గ్రామంలోని క్షేత్రయ్య కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సేవా వజ్ర, సేవా రత్న పొందిన కంచర్ల కలిందిని, జూనపూడి సంధ్యారాణి, కైల తేజ సురేంద్ర, వంపుగని నాగరాము, మురారి వీర అమలేశ్వరమ్మ, అలూరి శ్రీనివాసరావు, మద్దాలి దీప్తిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం అమలు చేసినా, ఏ సేవా కార్యక్రమాలు చేపట్టినా క్షేత్రస్థాయిలో సేవలు అందించిన ఘనత వలంటీర్లకు చెందుతుందన్నారు. నేడు ప్రతిపక్ష నాయకులు వలంటరీ వ్యవస్థనే టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. వలంటీర్లను చూస్తే చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్‌కు భయం పట్టుకుందన్నారు. ఎంపీడీఓ చంద్రశేఖర రావు, జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు, సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, మండల సచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, నాయకులు గోగినేని పెరుమాళ్లు, మంద శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు జట్లు రెడీ



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

గుడివాడ టౌన్: సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జట్లు సిద్ధమైనట్లు ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి మడకా ప్రసాద్ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు పురుషుల, మహిళల జట్లు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఎంపికైన వారిలో మహిళల జట్టులో కె.మారి, టి.ఝాన్సీ రాణి, కె. చైతన్య, అఖిల, ఎం.దుర్గాభవాని, బి.మౌనిక, బి. నాగ సుశీల, జి.దీప్తి, ఎ. దేవి, టి.జ్యోతి, హురున్నీసా, ఎం.లావణ్య, బి.శివస్వప్న, ఎస్.ధనలక్ష్మి, జి. అనిత, స్టాండ్‌బైలుగా డి.చరితశ్రీ, కె.ఊర్వ, అబీజా ఎంపికయ్యారని తెలిపారు. పురుషుల జట్టులో కె.కొండలరావు, బి.వినయ్, టి.తిమోతి, సీహెచ్. అజయ్ కుమార్, జి.హస్మల్, సీహెచ్. గణేష్, రాకేష్, జె. నాగశేషు, డి.షణ్ముఖ శ్రీనివాస్, ఆసీఫ్‌ఖాన్, కె. జగదీష్, కె. జయసూర్యతేజ, పి.అభిషేకం, డి.దుర్గాప్రసాద్, సీహెచ్ రేవంత్‌కుమార్, స్టాండ్‌బైలుగా యు.నాగరాజు, గణేష్ నాయుడు, భరత్‌కుమార్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జి. రాంబాబు, ఎస్. సుధీర్, కె. అనూరాధ, డి. రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు సముచిత న్యాయం

ఎమ్మెల్యే డీఎన్నార్



ఎమ్మెల్యే డీఎన్నార్‌ను సన్మానిస్తున్న నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నాయీ బ్రాహ్మణులకు అన్నింటా సముచిత న్యాయం దక్కిందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ ఎదుట విడిది గృహంలో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డీఎన్నార్ శుక్రవారం విచ్చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలందరూ ఉన్నత ప్రమాణాలతో జీవించాలని పలు సంక్షేమ కార్యక్రమాలను సీఎం జగన్ అమలు చేస్తోన్నారన్నారు. అందులో భాగంగానే ఆసరా, పింఛన్ల పెంపు వంటివి ఉన్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలయ ధర్మకర్తల మండలిలో తమకు సభ్యులుగా అవకాశం కల్పించారన్నారు. అదే విధంగా రూ.10 వేలు వైఎస్సార్ చేదోడు పథకం, విద్యుత్ సబ్సిడీతో పాటు నియోజకవర్గంలో అర్హులందరికీ ఇంటి స్థలాలను ఎమ్మెల్యే డీఎన్నార్ మంజూరు చేశారన్నారు. ఎంపీపీ అడవి కృష్ణ, ఎంపీటీసీ బోడి చర్ల స్వాతి, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హమీద్, మాజీ ఏఎంసీ చైర్మన్ దండే పుష్పలత, కన్నా రమేష్, నిమ్మల సాయి, ఎస్సీ, ఎస్టీ సెల్ జిల్లా సభ్యులు కూనవరపు సతీష్, కుమ్మరిగుంట మదన్, ఎస్‌డీ బాషా, బోనం శరత్, సంఘ సభ్యులు పోతునూరి శరత్, పోతునూరి పవన్, కొత్తపల్లి విజయ్ కుమార్, కాళిదాసు సూర్యనారాయణ, కావవరపు శివ, మాటూరి పండు పాల్గొన్నారు.

26 నుంచి గంగానమ్మ జాతర

పామర్రు: స్థానిక గంగానమ్మ తల్లి ఆలయ జాతర మహోత్సవాలను ఈనెల 26 నుంచి మార్చి 3వ తేదీ వరకూ నిర్వహించాలని ఆలయ కమిటీ సభ్యులు తలపెట్టారు. జాతర సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు శుక్రవారం మాట్లాడుతూ ఏడు రోజుల పాటు గ్రామంలో జరిగే ఈ మహోత్సవానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి వేలాది భక్తులు వస్తారని తెలిపారు. అమ్మవారి ఘటం కుండను, పోతురాజు గడలకు గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ నెల 26న తెల్లవారుజామున గంగానమ్మ తల్లిని మేళ తాళాలతో, కనక తప్పెట్లతో ఊరేగింపుగా ఆమె పుట్టినిల్లు అయిన బొమ్మారెడ్డి మధుసూదనరెడ్డి(మునసబుగారి) ఇంటి వద్దకు తీసుకెళ్లి అక్కడ అమ్మవారికి పూజలు నిర్వహించి అనంతరం అక్కడి నుంచి పసుపు,కుంకుమ, నూతన వస్త్రాలను తీసుకొస్తారని పేర్కొన్నారు. ఆలయంలో గంగానమ్మకు ఉదయం ఏడు గంటలకు 108 మంత్ర జలాలతో అభిషేకం నిర్వహించి పుట్టింటి నుంచి తెచ్చిన వస్త్రాలను సమర్పించి, పసుపు కుంకుమలతో అమ్మవారిని అలంకరిస్తారని తెలిపారు. అదే రోజు ఆలయం వద్ద నుంచి గ్రామోత్సవానికి గంగానమ్మ బయలు దేరుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజూ గ్రామోత్సవం అయిన తర్వాత అమ్మవారిని ఆలయంలో ఉంచుతారని తెలిపారు. మార్చి 3వ తేదీన అమ్మవారు ఆలయ ప్రవేశం జరిగిన తర్వాత భక్తులు తమ మొక్కులను తీర్చుకుంటారని పేర్కొన్నారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా తగు విధమైన చర్యలు తీసుకున్నట్లు కమిటీ సభ్యులు బొమ్మారెడ్డి వెంకటరామిరెడ్డి, సభ్యులు తెలిపారు.

గ్రామ స్వరాజ్యం సాధించిన సీఎం జగన్

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడ్లవల్లేరు: పూలే, అంబేడ్కర్, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సాధించారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. గుడ్లవల్లేరు గ్రామ సచివాలయం-1 నూతన భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. తొలుత వలంటీర్లకు వందనం పేరిట వలంటీర్లను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలకు సైతం ప్రభుత్వ సేవలను నేరుగా అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. శంఖారావం పేరిట తండ్రి దగ్గర నేర్చుకున్న అబద్ధాలనుకూడా సరిగ్గా ప్రజల ముందు చెప్పలేని స్థితిలో నారా లోకేష్ ఉన్నాడని చెప్పారు. బాబు, పవన్‌కు స్వార్థ ప్రయోజనాలే తప్ప వాళ్లకు ప్రజల మంచి పట్టబోదన్నారు. పేదలకు సేవలు అందిస్తున్న వలంటీర్లను చూస్తున్న విపక్షాలకు వణుకు పుడుతోందన్నారు. అందుకే వలంటీర్లను పదేపదే ఆడిపోసుకుంటున్నారని పేర్కొన్నారు. వలంటీర్లు మాత్రం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బాటలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, కొండలమ్మ ఆలయ మాజీ చైర్మన్ కనుమూరి రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి, జిల్లా యువజనాధ్యక్షుడు మెరుగుమాల కాళీ, బూత్ కమిటీల మండల కన్వీనర్ కోటప్రోలు నాగు, సచివాలయాల మండల కన్వీనర్ కొత్తూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాబా ఆశీస్సులు అందరిపై ఉండాలి

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



బాబాకు గంధం సమర్పిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: కులమతాలకతీతంగా ఖాదరి బాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. మండలంలోని మల్లాయపాలెంలో ఉన్న హజ్రత్ మస్తాన్ ఆవులియ ఖాదరి బాబావారి దర్గాలో 18వ గంధ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గురువారం రాత్రి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని బాబావారికి పవిత్ర గంధాన్ని సమర్పించారు. సర్వమానవాళి హితం కోరుతూ మత గురువులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాదరిబాబా గంధ మహోత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఏటా ఈ వేడుకల్లో పాల్గొనడమే కాకుండా దర్గా అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు మత గురువులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించారు. తొలుత వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నానిను మైనార్టీ పెద్దలు ముస్లిం సంప్రదాయ ప్రకారం సత్కరించారు. దర్గా కమిటీ సభ్యులు బాజీ అలీసా, జాన్‌సైదా, షేక్ హుస్సేన్, వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, వైఎస్సార్ సీపీ నాయకులు పాలేటి చంటి, నల్లమోతు జగదీష్, రజాక్‌బాషా, ఎండీ సాలేహా, ఫజల్, అబ్దుల్ రహీద్, షఫీ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలి

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ఉరుసు మహోత్సవంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న అనిల్‌కుమార్

పామర్రు: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలని అప్పుడే సమాజం సస్యశ్యామలంగా ఉంటుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక గఫార్ సెంటర్‌లో మసీద్ వద్ద ఉరుసు మహోత్సవంలో గురువారం రాత్రి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 80 ఏళ్లుగా ఉరుసు మహోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర బాగుండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. తొలుత ఉరుసు మహోత్సవం సందర్భంగా పూజా సామగ్రిని, గంధం తదితరాలను గ్రామంలోని పుర వీధుల వెంబడి ఊరేగించారు రు. ఉరుసు మహోత్సవ నిర్వాహకులు ఆలీ ఆసిఫ్‌ఖాన్, ఆలీ అఫ్తాబ్‌ఖాన్ ఆధ్వర్యంలో కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. నాయకులు కూసం సుబ్బారెడ్డి, అప్పిరెడ్డి, పెదవెంకటరెడ్డి, నందిరాజు, మోరా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సీసీ రహదారికి భూమిపూజ



భూమిపూజ చేసిన ఎంపీపీ అశోక్‌కుమార్

పామర్రు: గ్రామంలో సీసీ రహదారి ఏర్పాటుకు శుక్రవారం భూమిపూజ చేశారు. స్థానిక తమ్మా కోటమ్మారెడ్డి బజారులో సీసీ రహదారి ఏర్పాటుకు పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి రమాదేవి భూమిపూజ చేశారు. స్థానిక పంచాయతీ 15వ ఆర్థిక సంఘ నిధులతో ఈ సీసీ రహదారి ఏర్పాటు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వార్డుమెంబరు కూసం సుబ్బారెడ్డి, నాయకులు డి శ్రీరామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పెద వెంకటేశ్వర్‌రెడ్డి, చిన వెంకటరెడ్డి, శశిరెడ్డి, మోరా వెంకటరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.